ఘనంగా స్వామివారి బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



సౌభాగ్యపురం శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలల్లో సబిత, తదితరులు



దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్‌లోని సౌభాగ్యపురం కాలనీలోని వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఐదు రోజులుగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం స్వామివారిని కల్పవృక్ష వాహనంపై మాడ వీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపంలో నిర్వహించిన వ్రతంలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని శాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్యపురం కాలనీవాసులు వెంకట్‌రెడ్డి, సుధాకర్‌గుప్త, నర్సింహారెడ్డి, మూర్తి, మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నెలకొండ శ్రీనివాస్ రెడ్డి, గొడుగు శ్రీ నివాస్, కొండ్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, జై శ్రీమన్నారాయణ, మహేందర్‌రెడ్డి, శ్యాంగుప్త, పబ్బు శ్రీనివాస్, రమేష్ కురమ, ఆర్‌కేపురం డివిజన్ మహిళా అధ్యక్షురాలు లిక్కి ఊర్మిళ, స్వప్న పాల్గొన్నారు.

రాజకీయాలకతీతంగా కాలనీల అభివృద్ధి

ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాలనీల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని సత్యానగర్, రవీందర్‌నగర్, లక్ష్మీకాంతనగర్, శ్రీనగర్‌కాలనీల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నేతలతో కలిసి విస్తృతంగా పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొత్త కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగనీటి సరఫరా వంటి కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నామని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, అదేవిధంగా రామంతాపూర్‌లోని కొత్త బస్తీలు, కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు త్వరలో అధికారులతో కలిసి విస్తృత సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, సూరం శంకర్, ప్రశాంత్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మీ, మధు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరితంగా పైపులైను పనులు పూర్తి చేయాలి



పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న చింతల అరుణ సురేందర్ యాదవ్

నాగోలు: కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వర్షాలు రాకముందే కాలనీలో పైప్‌లైన్ పనులను త్వరితంగా పూర్తి చేయాలని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ జలమండలి అధికారులకు ఆదేశించారు. సోమవారం నాగోలు డివిజన్‌లోని శ్రావణ శ్రీ ఎంక్లేవ్ నుంచి బండ్లగూడ భారత్ పెట్రోల్‌బంక్ వరకు సుమారు రూ. 1.20 కోట్లతో వర్షపునీరు సజావుగా వెళ్లేందుకు పైప్‌లైన్ పనులకు కార్పొరేటర్ చింతల అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా నిర్మించబోయే వర్షపునీటి పైప్‌లైన్ పనులు నాణ్యతా ప్రమాణాలతో ఏమాత్రం తగ్గకుండా, ప్రజలకు ఏ ఇబ్బంది కలగకుండా భారీ వర్షాలు రాకముందే పనులు పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీవాసులు కొరడ రామ్మోహన్ శర్మ, మాధవరెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, శ్యామ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞప్తులతో రెండు బస్సు సర్వీసులు పునరుద్ధరణ

హర్షం వ్యక్తం చేసిన కాలనీలవాసులు



ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభిస్తున్న రమేష్, కాలనీ సంఘాల ప్రతినిధులు

మన్సూరాబాద్: కరోనా సమయంలో నిలిచిపోయిన ఆర్టీసీ సేవలు కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు తిరిగి నేడు పునఃప్రారంభమయ్యాయి. మన్సూరాబాద్, నాగోలు డివిజన్ల పరిధిలోని ప్రెస్ కాలనీ, సౌత్‌ఎండ్ పార్కుకాలనీ, సెవెన్‌హిల్స్ కాలనీ, చండీశ్వరకాలనీ, డీవీనగర్, వీకర్‌సెక్షన్ కాలనీ వాసుల పలుమార్లు బండ్లగూడ డిపో మేనేజర్, ఆర్టీసీ ఉన్నతాధికారులకు గతంలో నడిపిన విధంగానే బస్సులను పునరుద్ధరించాలని కోరారు. బండ్లగూడ డిపో మేనేజర్ రమేష్ చొరవతో సౌత్ ఎండ్ పార్కు కాలనీ నుంచి కోఠి మీదుగా సెక్రటేరియట్ వరకు ఒక్క బస్సును, కోఠి మీదుగా సికింద్రాబాద్ వరకు మరొక బస్సును సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీవాసులు విజ్ఞప్తి మేరకు రెండు బస్సులను ప్రారంభించామని, త్వరలోనే మరో మూడు బస్సులను ఈ రూట్ నుంచి నడుపుతామని తెలిపారు. కాలనీలలోని రోడ్లపై అక్రమ పార్కింగ్ చేయకుండా కాలనీవాసులు ట్రాఫిక్ పోలీసుల సహకారంతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ఆర్టీసీ సిబ్బందికి సహకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారి నాగార్జున, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు లింగారెడ్డి, విజయపాల్‌రెడ్డి, రాంబాబు, ఎంవీఎస్ మూర్తి, విజయరాములు, అరుణ్ కుమార్, కిరణ్‌కుమార్, కిషన్, యాదగిరి యాదవ్, నరేందర్‌రెడ్డి, సుభాష్, రంగారెడ్డి, జంగారెడ్డి, తెలంగాణ వెంకన్న, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డుపై ఏరులై పారుతున్న మురుగునీరు

వారం రోజులుగా పొంగిపొర్లుతున్న డ్రైనేజీ
పట్టించుకోని జలమండలి అధికారులు



పొంగి పొర్లుతున్న డ్రైనేజీ మ్యాన్‌హోల్

లింగోజిగూడ: జలమండలి అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. గత వారం రోజులుగా సరూర్‌నగర్ కర్మన్‌ఘాట్ ప్రధాన రహదారిలో డ్రైనేజీ పొంగిపొర్లి రోడ్డుపై వాగులా ప్రవహిస్తోంది. ఇప్పటికే స్థానికులు దీనిపై ఫిర్యాదులు చేసినా జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై వాగులా పారుతున్న మురుగునీటిలో వాహనదారులు, పాదచారులు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోకపోతే మరింత సమస్య ఉత్పన్నమవుతుందని, నిలిచిననీటి వల్ల దోమలు వ్యాప్తి చెందిన వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



రోడ్డుపై పారుతున్న డ్రైనేజీ నీరు

భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్- జుహా

- మసీదులు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థలు చేసిన ముస్లింలు
- ప్రార్థనలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు



సరూర్‌నగర్ ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

దిల్‌సుఖ్‌నగర్: మలక్‌పేట్ జోన్ పరిధిలోని ముస్లింలు సోమవారం ఎంతో పవిత్రంగా జరుపుకునే బక్రీద్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధల నడుమ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మసీదులు, ఈద్గాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. దిల్‌సుఖ్‌నగర్, సరూర్‌నగర్, మలక్‌పేట్, అక్బర్‌బాగ్, ఆర్‌కేపురం, ముసారంబాగ్, ఓల్డ్‌మలక్‌పేట్, చాదర్‌ఘాట్, సైదాబాద్, ఐఎస్‌సదన్ తదితర ప్రాంతాల్లోని మసీదులలో ముస్లింలు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు పరస్పరం 'ఈద్‌ముబారక్' శుభాంకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం కొంత మాంసాన్ని నిరుపేదలకు, బంధువులకు ఖుర్బానీ రూపంలో అందచేశారు.

పేదలకు సహాయం అందించడంలో ముందుండాలి..

జోన్ పరిధిలోని పలు ఈద్గాలు, మజీద్‌లలో ప్రజాప్రతినిధులు, వివిధపార్టీల నాయకులు సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు జరిపి ముస్లింలకు బక్రీద్ శుభాంకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద ముస్లింలకు సహాయ సహకారాలు అందించండలో ప్రతీ ఒక్కరూ ముందుండాలని పిలుపునిచ్చారు. ఖురాన్‌లో చెప్పిన విధంగా నడుచుకుంటు పది మందికి సహాయ సహకారాలు అందిస్తు అందరికీ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈప్రార్థనలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, వివిధపార్టీల నాయకులు, కార్యకర్తలు, వేలాదిగా ముస్లింలు పాల్గొన్నారు.

మలక్‌పేటలో...

మలక్‌పేట: బక్రీద్ పర్వదినం సందర్భంగా సోమవారం అక్బర్‌బాగ్ డివిజన్ పరిధిలోని ఉజాలే షాహ ఈద్గాలో ఎమ్మెల్యే అహ్మద్ బలాల (నమాజ్ ఈద్-ఉల్ అధా) ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అధికారులు, మజ్లిస్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. మలక్‌పేట బీఆర్‌ఎస్ నాయకులు మాజీ హోంమంత్రి మహమూద్ అలీ, బీఆర్‌ఎస్ నేత ఆజీమ్‌అలీని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మలక్‌పేట ఇన్‌చార్జి తీగల అజీత్‌రెడ్డి, మూసారంబాగ్ అధ్యక్షుడు చెల్లూరి రఘునందన్‌రెడ్డి, నాయకులు శశిధర్‌రావు, పవన్, అభిషేకం, పీటర్ శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

ఎల్‌బినగర్‌లో...

ఎల్‌బీనగర్: బక్రీద్ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్లలోని ఈద్గాలు, మసీదుల వద్ద సందడి నెలకొంది. ఈద్గాలు, మసీదుల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. సరూర్‌నగర్‌కట్ట వద్ద ఉన్న ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేయగా కాంగ్రెస్ నాయకులు కందికంటి శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ముస్లింలకు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, ఎల్‌బీనగర్ ట్రాఫిక్ ఏసీపీ నవీన్‌రెడ్డి, నాయకులు శంకర్‌యాదవ్, బేరా బాలకిషన్, ధన్‌రాజ్‌గౌడ్, ఎండీ సలీం పాల్గొన్నారు.



ఉజాలేషాహ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల



మాజీ మంత్రి మహమూద్‌అలీతో బీఆర్‌ఎస్ నాయకులు అజీత్‌రెడ్డి



ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు, ఏసీపీలు కృష్ణయ్య, నవీన్‌రెడ్డి

సంఘం రిజిస్ట్రేషన్‌కు వివరాల సేకరణ

వనస్థలిపురం: వనస్థలిపురం, పరిసర ప్రాంతాలలో నివాసం ఉండే మున్నూరు కాపులకు సంబంధించి సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి మున్నూరు కాపులు అందరు తమ వివరాలు అందజేయాలని సంఘం ప్రతినిధులు మర్రెట్టి నరసింహారాజు, ఆవుల వంశీకృష్ణ, పత్తి రాజు ఒక ప్రకటనలో కోరారు. అందరి వివరాలు వచ్చిన తర్వాత అందరి సహకారంతో నూతనంగా సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయిస్తామని వారు తెలిపారు. వివరాలకు ఫోన్: 7680828291, 9441439045, 9246064452లను సంప్రదించాలని వారు సూచించారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజారులలో కూరగాయల ధరలు (కిలో..రూపాయల్లో) ఈ విధంగా ఉన్నాయి. టమాట 47, వంకాయ 28, బెండ 55, పచ్చి మిర్చి 80, కాకర 60, బీర 72, క్యాబేజి 23, ఫ్రెంచి బీన్స్ 145, క్యారెట్ 45, దొండ 43-45, చిక్కుడు 65, గోకర 55, బీట్‌రూట్ 23, క్యాప్సికం 68, ఆలు 35, దోస 23, సొర 17, పొట్ల 20, ఉల్లిగడ్డ 39, చామగడ్డ 40లుగా ఉన్నాయని మార్కెట్ అధికారులు తెలిపారు. కాగా ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమలులో ఉంటాయి.

మలక్‌పేట్‌లో భారీ వర్షం

వర్షంతో స్తంభించిన ట్రాఫిక్

దిల్‌సుఖ్‌నగర్: మలక్‌పేట్‌జోన్ పరిధిలోని దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట, చాదర్‌ఘాట్, చంచల్‌గూడ, సైదాబాద్, సరూర్‌నగర్, ఆర్‌కేపురం, మాదన్నపేట్, సరూర్‌నగర్ మండలం తదితర ప్రాంతాలలో సోమవారం కురిసిన భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయం కాగా, లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. అంతేకాకుండా మలక్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్ లలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేయడానికి ట్రాఫిక్ పోలీసులు నానాతంటాలు పడగా, వాహనదారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకున్నారు. కురిసిన వర్షానికి పలు చోట్ల రోడ్లు తటాకాలను తలపించేలా మారాయి.

మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

చార్మినార్: ఉప్పుగూడ మహంకాళి ఆలయ పునర్‌నిర్మాణ 11వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాతబస్తీలోని వివిధ ఆలయాలకు చెందిన కమిటీ ప్రతినిధులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భాగ్యనగర్ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి ఆలయాల ఊరేగింపు కమిటీ చైర్మన్ గాజుల అంజయ్యతో పాటు బేలా ముత్యాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు పాటిల్ సదానంద్ యాదవ్, సుల్తాన్‌షాహీ జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ రాకేష్ తివారి, హరిబౌలి బంగారు మైసమ్మ ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు మధుసూదన్ యాదవ్ తదితరులు హాజరు కాగా ఆలయ కమిటీ చైర్మన్ జనగామ మధుసూదన్ గౌడ్ ఆలయ మర్యాదలతో సత్కరించారు.

మొక్కలు నాటితేనే వాతావరణ సమతుల్యత



మొక్కలు నాటుతున్న వీహెచ్‌పీ కార్యదర్శి శశిధర్ తదితరులు

వనస్థలిపురం: ప్రధానిగా నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణ స్వీకారోత్సవం, ఏకాదశి పర్వదినం సందర్భంగా వనస్థలిపురంలోని శ్రీ భ్రమరాంభికా సమేత మల్లికార్జునస్వామి దేవాలయంలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యం ఒక్క మొక్కలు నాటడంతోనే సాధ్యమని దీని కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి రావినూతల శశిధర్, శ్రీ ఎల్లమ్మదేవి ఆలయ చైర్మన్ వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీ మహంకాళి దేవాలయ చైర్మన్ నీళ్ల అంజన్‌కుమార్‌గౌడ్, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ మఠం శాంతకుమార్, గాండ్ల సీనయ్య, బొమ్మి నరేందర్, సత్యమూర్తి, సురేష్, వీరేశలింగం తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం...



నూతన కమిటీ సభ్యులతో ఆలయ కమిటీ చైర్మన్ వారణాశి వంశీ తదితరులు

నాగోలు: కొత్తపేట డివిజన్ స్నేహపురికాలనీలోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నూతన సభ్యులుగా శ్రీకాకుళం సాయిరాం, శ్రీకాకుళం శ్రీనివాసులు సోమవారం ప్రమాణ స్వీకరం చేశారు. ఆయల చైర్మన్ వారణాశి వంశీ వారికి నియామక పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి ప్రసన్నకృష్ణ, కోశాధికారి హేమసుందర్‌రావు, ట్రస్టీ అనంతుల సురేందర్‌రెడ్డి, సలహాదారులు వెంకటస్వామి, బాపిరాజు, మేనేజర్ రవికుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బోడుప్పల్: సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని 24వ డివిజన్ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేశ్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలో సోమవారం ఆమె పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జ్యోతినగర్ కాలనీలో కరెంట్ సమస్యలు, సీసీ రోడ్లు సమస్యలున్నాయని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు వేగంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని త్వరతిగతిన పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రాల వెంకటేశ్ యాదవ్, ముద్దం రాంచందర్, శివగౌడ్, జైపాల్‌రెడ్డి, రమణారావు, యాదయ్య పాల్గొన్నారు.

జోరు వర్షానికి కూలిన చెట్లు



బడంగ్‌పేట్: కుర్మల్‌గూడలో కూలిన చెట్టును తొలగిస్తున్న కార్పొరేషన్ సిబ్బంది

బడంగ్‌పేట్: వర్ష బీభత్సం స్థానికంగా అలజడి సృష్టించింది. సోమవారం కురిసిన వానకు బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని పలు చోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. ఎక్కడికక్కడ రవాణావ్యవస్థ స్తంభించిపోయింది. నాలాలు పొంగుతున్నాయి. దీంతో కార్పొరేషన్ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.



బడంగ్‌పేట్: అల్మాస్‌గూడలో నేలకొరిగిన వృక్షాన్ని జేసీబీతో తొలగింపు

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్‌లోని గ్రీన్ రిచ్ కాలనీలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను సోమవారం మేయర్ చిగురింత పారిజాతారెడ్డి కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కాలనీలో గృహ సముదాయాలు పెరగడంతో ఉన్న ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ మీద లోడ్ అధికం కవడంతో మారో ట్రాన్స్‌ఫార్మర్ అవసరం ఏర్పడిందని అన్నారు. కాలనీవాసులు విజ్ఞప్తి మేరకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేయించి ప్రారంభించామన్నారు. కాలనీవాసులు అవసరాలు తీర్చేందుకే ప్రజా పాలన చేస్తున్నామని వెల్లడించారు. అనంతరం కాలనీవాసులు మేయర్‌ను సన్మానించారు.

నేడు డయల్ యువర్ డీఎం

ఇబ్రహీంపట్నం: డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని మంగళవారం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటనర్సప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిపో పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తమ సలహాలు, సూచనలు, సమస్యలు డయల్ యువర్ డీఎం కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ డిపో అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు.

గోశాల నిర్మాణానికి స్థలం కేటాయించాలి

ఉప్పల్: తపస్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ సోమవారం బీఆర్‌ఎస్ నేత బన్నాల ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తపస్య ఫౌండేషన్ ప్రతినిధులు ఆచార్య వేద సింధు, బొల్లా విజయ్‌కుమార్ తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో మహేందర్ జైస్వాల్, పత్తిపాక లక్ష్మణ్, గంగాధర్ మహాజన్ తదితరులు ఉన్నారు.

మహిళలు స్వయం ఉపాధి సాధించాలి



కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్: ఓల్డ్ రామంతాపూర్‌లోని అంబేడ్కర్ కమిటీ హాల్‌లో సోమవారం వనిత జీవన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ కేంద్రాన్ని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ప్రారంభించారు. మహిళలు తమ ఇంటి వద్దే స్వయం ఉపాధిని చేపట్టి మరో 10 మంది మహిళలకు ఉపాధి కల్పించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు ఆకుల సుభాషిని, అంబేడ్కర్ సంఘం ప్రతినిధులు జంగయ్య, బొడ్డుపల్లి ఆనంద్, కొంగర శ్రీనివాస్, నిరంజన్‌గౌడ్, అంజయ్య, మల్లికార్జున్, లత తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత పాటించకపోతే కాంట్రాక్టర్లపై చర్యలు



ఉప్పల్‌లో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రజిత తదితరులు

ఉప్పల్: ఉప్పల్ డివిజన్‌లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి సోమవారం అధికారులతో కలిసి పర్యటించారు. కుమ్మరిబస్తీలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనుల్లో నాణ్యత లేకపోతే కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కాలనీల్లో నెలకొన్న వివిధ సమస్యలను కాలనీ అసోసియేషన్ల నాయకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గుమ్మడెల్లి శంకరయ్య, కృష్ణ, బుల్లెట్ కృష్ణ, మీనంపల్లి ఆండాలు, సల్ల ప్రభాకర్‌రెడ్డి, మాశెట్టి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.